
## పోలీసు అధికారులకు ఇన్‌స్పెక్టర్ శుభాకాంక్షలు

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి సోమవారం రాచకొండ పోలీసు అధికారులను కలిశారు. మల్కాజ్‌గిరి డీసీపీ డి.జానకీతో పాటు పలువురు ఉన్నత అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంగ్ల సంవత త్సరం మొదటి రోజు సందర్భంగా సీఐ మహేందర్‌రెడ్డి అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి పుష ్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలు, శాంతి, భ ద్రతలపై ఆయన డీసీపీ, ఏసీపీలతో చర్చించారు. 2024 సంవత్సరంలో నేరాలను తగ్గించి ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని డీసీపీ సీఐకి సూచించారు.



డీసీపీ జానకికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ సాయినగర్‌లో శ్రీఅయ్య ప్పస్వామి మహాపడి పూజ ఘనంగా జరిగింది. సాయినగర్‌కాలనీలో జక్కా స్వామి ఆధ్వర్యంలో నిర్వ హించిన పూజలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. అయ్యప్పను కొలుస్తూ స్వామికి పంచామృతంతో అభిషేకం చేశారు. వివిధ రకాల పూలు, పండ్లతో పదునెట్టాంబడిని అలంకరించారు. అయ్యప్పశరణుఘోషతో 18 మెట్లపై కర్పూరహారతులను వెలిగించారు. ఘట్‌కేసర్ ఎం పిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి విచ్చేసి పూజను తిలకించారు. ఈసందర్భంగా నిర్వహకులు స్వామి ఆయనను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా స్వాములకు, భక్తులకు అన్నసంతర్పణ గావించారు. గురుస్వామి కట్ట అంజనేయులుగౌడ్, ముద్ద ్ం ఈశ్వరయ్య, పి.నర్సిం గ్‌రావు, రమేశ్‌నాయుడు, ముద్దం లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్పపూజలో పాల్గొన్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## నయా జోష్‌తో చేయూత నిద్దాం

### కొత్త ఏడాదిలో అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



అనాథాశ్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, జనవరి 1 ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రతి మహిళా మహాలక్ష్మీగా ఉండాలని రైతు లందరికీ భరోసా ఇస్తామని గృహాలన్నీ జ్యోతితో వెలగాలని ప్రతి కుటుంబానికి సొంతింటికల నెరవేర్చాలని అంతర్జాతీయ రంగం వికసించాలని ఆరోగ్య ధీమా దక్కాలని వృద్ధులు, వికలాంగులు, వితంతువులందరికీ చేయూత నివ్వాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు నయా జోష్‌తో ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అర్హులు ఎవరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా పథకాలన్నీ వారి చెంతకే చేరేలా పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. కొత్త సంవత్సరంలో అందరూ ముఖ్యాల్లో చిరునవ్వులు చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందరికీ సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంలు తెలిపారు.

## అనంత పద్మనాభ ఆలయాకి పోటెత్తిన భక్తజనం

### చైర్మన్ బెజవాడ అనితారెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

**కొత్తూర్, జనవరి 1, ప్రభాతవార్త :** ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా అనంతపద్మనాభ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తజనం. సోమవారం జనవరి 1 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కొత్తూర్ మండలం లోని పెంజర్ల గ్రామంలో వెలసిన శ్రీభూదేవి సమేత అనంతపద్మనాభ స్వామి ఆలయానికి తెల్లవారు జామునుండే భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ చైర్మెన్ బెజవాడ అనితారెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.....ఇట్టి అనంతపద్మస్వామి ఆలయంలో దర్శించుకున్న వారికి వారి కోరికలు నెరవేరుతున్నాయని భక్తుల యొక్క నమ్మకం అని వారు తెలిపారు. ఎల్లవేళలా నిత్యం వివిధ ప్రాంతాల నుండి స్వామివారి దర్శనం కొరకు వేలమందిగా తరలివస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ప్రతి శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రతి శనివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ కూడా లేనివిధంగా స్వామి వారు ఇక్కడ కొలువై ఉన్నారన్నారు. అనంత పద్మనాభ స్వామి దర్శించుకోవడమే ఇక్కడ ప్రత్యేకత అని వారు తెలిపారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు



భక్తులు విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్న దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సరం సందర్భంగ శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని ఆలయాలు అన్ని భక్తుల సందడితో కనిపించాయి. ప్రత్యేక పూజలు, భక్తిపారశ్యంలో భక్తజనం కనిపించారు. నూతన సంవత్సరం ఆరంభం తొలి రోజున శామీర్‌పేటలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామి (శివున్ని)ని భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి దర్శించుకోవటం జరిగింది. సోమవారం నూతన సంవత్సరం ప్రారంభం కావటంతో భక్తులు శివాలయంకు పెద్ద ఎత్తున చేరుకుని శ్రీ భవాని రామలింగేశ్వరస్వామిని పూజలు చేసి దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. అదే విధంగ శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ అమ్మవారిని కూడ భక్తులు సోమవారం దర్శించుకున్నారు. చెరువు కట్ట ప్రాంతం అంత కూడ భక్తుల సందడి నెలకొంది. చెరువులో పుష్కలంగ నీరు ఉండి నిండుకుండలా ఉండటంతో అమ్మవారిని దర్శించుకుని ఆ తరువాత చెరువు ప్రాంగణంలో భక్తులు ఉత్సాహంగ ఉల్లాసంగ గడిపారు. అదే విధంగ వివిధ గ్రామాల్లో ఉన్న అమ్మవార్ల, స్వామి వార్ల ఆలయాలను భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని ఆలయాలు అన్ని కూడ భక్తులు సందర్శించి శ్రీస్వామి వార్లను, అమ్మవార్లను దర్శించుకోవటం, భక్తిపారవశ్యం తో నిండి పోయాయి. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలు, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల ఆలయాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి.

## పంటల అధిక దిగుబడులపై రైతు సదస్సు

**కొడంగల్,డిసెంబర్ 1ప్రభాతవార్త** పంటల అధిక దిగుబడుల పొందేందుకు గాను రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు పట్టణంలోని ఓంట్రేడింగ్ కంపెనీ యజమాని అనంద్‌లాహోటీ తెలిపారు. పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నిర్వహిస్తున్న రైతు సదస్సుకు కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ మండలాలకు చెందిన రైతులు హాజరుకావాలని కోరారు.ఎకరానికి 100 బస్తాల వరి దిగుబడి మార్గంతో పాటు నిపుణుల ద్వారా అధిక దిగుబడులు పొందేందుకు సంపూర్ణ పోషకాలు,మేలైన పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు,సదస్సుకు జిల్లా వ్యవసాయాధికారి గోపాల్‌తో పాటు స్థానిక వ్యవసాయాధికారులు,శాస్త్రవేత్తలు హాజరుకానున్నారని ఇందుకు గాను రైతులు హాజరుకావాలని కోరారు.

# నయాసాల్ వేడుకల్లో పట్టుబడ్డ మద్యం ప్రియులు

### రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 2వేలకుపైగా వాహనాలు స్వాధీనం



వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 1 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా జరిగినప్పటికి అక్కడక్కడ నగర శివారు ప్రాంత రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు ముగ్గురు మరణించినట్లు సమాచారం. మరికొంతమంది తీవ్రంగా గాయాలపై ఆసుపత్రిల్లో చికిత్సలు పొం దుతున్నారు. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా ఎక్కడ అ వాంచనీయ సంఘటనలు జరగకుండా రాచ కొండ, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో అడుగడుగునా ఆదివారం రాత్రి పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వ హించారు. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని సైబరాబాద్ పోలీసులు 74 బృందాలుగా పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 1241మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టు బడ్డారు. వీరం దరిపై త్వరలో చార్జ్‌షిట్ దాఖలు చేసి కోర్టులో హాజ రుపరుస్తామని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. దీంతోపాటు మోటర్ వెహికిల్ ఎంవియాక్ట్ 1988 సెక్షన్ 19 ప్రకారం డ్రైవింగ్ లైసన్స్‌లు స్వాదీ నం చేసుకుని ఆయా డివిజన్‌ల వారీగా ఆర్టీఏలకు పంపిస్తామని తెలిపారు.938 ద్విచక్రవాహనాలు నడు పుతున్న వారిపై, 21 మంది ఆటోలు నడుపుతూ మద్యం సేవించి పట్టుబడ్డారు. మరో 275 మంది పోర్ విల్లర్స్ నడుపుతున్న వారు సైతం వాహనాల డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. వీరిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. 509 మంది వ్యక్తులు 100 ఎంఎల్ కంటే ఆల్కహాల్ సేవించారని, 30 మంది 300మి. గ్రాముల కంటే అధికంగా సేవించారని, మరో 18 మంది 500 మి.గ్రాముల కంటే అధికంగా ఆల్క హాల్ సేవించారని పేర్కొన్నారు. మియాపూర్, కూ కట్‌పల్లి, మాదాపూర్, గచ్చిబౌలి, నార్సింగ్,జీడిమెట్ల లో అత్యదికంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసులు నమో దైనట్లు తెలిపారు.సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులతో పాటు ఎంపోర్స్‌మెంట్ తదితర పోలీస్ విభాగాలకు చెందిన భద్రత అధికారులు ఈ డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీల్లో పాల్గొన్నారు.

అదేవిధంగా రాచకొండ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ పరిధిల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వ హించగా 543 మంది పట్టుబడ్డారు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిం చుకుని వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో ఓ యు కుడు మృతి చెందాడు. డిసెంబర్ 31 రాత్రి పెద్దగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవాలని తెలిపారు. పోలీ సులు ప్రజలకు కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ప్రజలకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారాని, ప్రజలు కూడా పోలీసులకు సహాకరించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకల్లో అత్యుత్సాహం

## యాలాలలో కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ : ఆరుగురిపై కేసు నమోదు

**యాలాల జనవరి 1,ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకల్లో అత్యుత్సాహం ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది.కాంగ్రెస్,బిఆర్ఎస్ నా యకులు ఒకరినొకరు దూషించుకున్నారు. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది.మాటా మాటా పెరిగి దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో పలువురికి మూగదెబ్బలు తగిలాయి.పోలీసుల రంగ ప్రవేశంతో వివాదం సద్దుమ ణిగింది. బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దాడులకు పాల్పడిన ఆరుగురిపై కేసు నమోదైంది.ఈ సంఘటన ఆదివారం యాలాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది.యాలాల ఎస్ఐ అరవింద్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.యాలాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, టిఆర్ఎస్ నాయకులు ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు జరు పుకుంటున్నారు. ఇరు పార్టీల నాయకులు ఉత్సాహంగా వేడుకలు జరుపుకుంటున్న క్రమంలో బిఆర్ఎస్‌కు చెందిన కొప్పుల యా దప్ప కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉప్పరి శేఖర్‌తో అకారణంగా గొడవపడ్డాడు.అంతేకాకుండా అక్కడున్న ఇతురులను కూడా దూషించాడంతో ఇరువర్గాల మధ్య గొడవకు దారి తీసినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ గొడవలో ఇరు నాయకులు దూషించుకున్నారు. ఇరు వర్గాల మధ్య మాటా మాటా పెరిగి ఘర్షనకు దారితీసినట్లు తెలిపారు.కొప్పుల యాదప్ప,సిద్రాల శ్రీనివాస్,నాగారం పాండుగౌడు, గడ్డమీది బాల్‌రాజ్,నర్సిములు,ఉప్పలియాదప్పలు కలిసి మారుతి, శేఖర్, లాలప్పలతో పాటు మరి కొంత మందిపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. బాధితుల పిర్యాదు మేరకు యాదప్ప,సిద్రాల శ్రీనివాస్,నాగారం పాండుగౌడు, బాల్‌రాజ్, నర్సిములు, ఉప్పలి యాదప్పలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. అరవింద్ తెలిపారు.ఇరు పార్టీల నాయకుల మధ్య ఆదిపత్య పోరు ఘర్షనకు దారితీసినట్లు తెలుస్తోంది.

విషయం తెలుసుకున్న తాండూరు రూరల్ సిఐ.యాలాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి కేసుకు సంబంధించిన వివరాలను తెలిసుకున్నారు. బాధితులకు న్యాయం చేస్తామన్నారు.అయితే ఈ కేసులో నింది తుడుగా భావించి పోలీసులు అదుపులోకి తీసుకున్న కొప్పుల యాదప్ప స్టేషన్ నుంచి పరారయ్యారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి స్టేషన్ నుంచి తప్పించుకోవడంపై పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి సిఐ,ఎస్‌ల దృష్టికి తీసుకు వచ్చారు.అప్రమత్తమైన పోలీసులు యాద ప్పను అరగంటలో అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తీసుకురావడం కొసమెరుపు.

# అంబేద్కర్ అందరివాడు

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : సర్పంచ్ శైలజ

**చేవెళ్ల, జనవరి 1 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాదనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం రాత్రి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర పై సంఘం శరణం గచ్ఛామి నాటకం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అణగారిన వర్గాల పట్ల వివక్షను రూపుమాపాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించాలని అన్నారు. అంబేద్కర్ జీవిత విశేషాలు, ఆశయాలు, లక్ష్యాలను నేటి తరానికి తెలియజేయడం కోసం నాటకంను ప్రదర్శించడం చాలా సంతోషదగ్గ విషయమన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషిని నాటక రూపంలో ప్రదర్శించడం అభిందనీయమని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో దళితరత్న వార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బోడ సామేల్,సీనియర్ పాత్రికేయులు బ్యాగరి గోపాల్, చేవెళ్ల మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, సిఐటియూ డివిజన్ ఇంచార్జి అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ ఇంచార్జి ఆరుణ్‌కుమార్, సోసల్ వెల్ఫేర్ అదికారులు మాధవి, సురేష్, జయప్రద, పాండు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, పామెన ఉప సర్పంచ్ బ్యాగరి విజయ్, నాయకులు సత్యనారాయణ, మల్కాపూర్ రవీందర్, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్లలో అంబేద్కర్ జీవిత నాటక ప్రదర్శన దృశ్యం

## నాలుగైదు రోజులకోసారి మిషన్ భగరథ నీరు

### తాగునీటి కోసం అల్లాడుతున్న గ్రామాల ప్రజలు

### ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలం



నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు (ఫైల్)

**పెద్దేముల్, జనవరి 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో మిషన్ భగిరథ ప్రాజెక్టును చేపట్టారు. కాని ప్రస్తుతం నాలుగైదు రోజులకు ఓ సారి మిషన్ భగిరథ నీరు రావడంతో తాగునీటి కోసం ఆయా గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారు. గత మూడు నాలుగు నెలలుగా మిషన్ భగిరథ నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని పెద్దేముల్, తట్టెపల్లి, ఇందూరు, మంబాపూర్, రుక్మాపూర్, రెగొండి, జనగాం, గాజీపూర్, నాగులపల్లి, గోపాల్‌పూర్, కొండాపూర్, మదనంతాపూర్ తదితర గ్రామాలలో తాగు నీటి కోసం తంటాలు పడుతున్నారు. మిషన్ భగిరథ నీరు సరఫరా కాకముందు గ్రామాలలో మోటారు పంపుల, చేతిపంపుల, ట్యాంకుల ద్వారా తాగునీరు సరఫరా చేసేవారు. మిషన్ భగిరథ నీరు సరఫరా తర్వాత వాటి ఉపయోగం లేకపోయింది. దీంతో గ్రామాలలో ఉన్న చేతిపంపులు,మోటారు పంపులు నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం మిషన్ భగిరథ నీరు నాలుగైదు రోజులకోసారి సరఫరా కావడంతో గుక్కెడు మంచినీటి కోసం గ్రామ శివారులోని బోరుబావుల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఇటు మోటారు పంపులు, చేతిపంపులు మరమ్మత్తులకు నోచుకోక,అటు మిషన్ భగిరథ నీరు రాక ఆయా గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అరిగోస పడుతున్నారు.ఆయా గ్రామాలలో రెండు నుంచి మూడు కిలోమీటర్ల మేర నడుచుకుంటు వెళ్ళి పొలాలలో ఉన్న బోరు బావుల వద్ద నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నారు. తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్న పట్టించుకునేనాథుడేలేరని ఏకరువు పెడుతున్నారు. సంబందిత అధికారులకు పలుమార్లు విన్నవించిన పై నుంచే నీరు సరఫరా కావడంలేదని చెబుతున్నారు. ఇంత తతంగం జరుగుతున్న ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలమయ్యారని పలువురు మండి పడుతున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు దృష్టి సారించి మిషన్ భగిరథ నీరు సక్రమంగా సరఫరా అయ్యేటట్లు చూడాలని పలువురు కోరుచున్నారు.



గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

## గవర్నర్‌కు శుభాకాంక్షల వెల్లువ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్‌లను తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం హైద్రాబాద్ రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళసైతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి పూల బొకెను అందిస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### గవర్నర్‌కు పీసరి సతీష్‌రెడ్డి..



గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న పీసరి సతీష్‌రెడ్డి

**షాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** గవర్నర్ తమిళసై సౌందర్‌రాజన్ నూతన సంవత్సరం పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ నాయకుడు పీసరి సతీష్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన సతీమణి పీవీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ పీసరి మాధురిరెడ్డి అన్నారు.

### రాచకొండ కమిషనర్ ఆధ్వర్యంలో 2024 వేడుకలు



కేక్ కట్ చేస్తున్న రాచకొండ సిపి సుధీర్‌బాబు

**ఇబ్రహీంపట్నం,జనవరి01,ప్రభాతవార్త:** రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి నూతన సంవత్సం వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈకార్య క్రమంలో డిసిపి శ్రీనివాస్,అడిషనల్ డిసిపి సత్యనారాయణ,అధికారులు ట్రాఫిక్ ఎసిపి ఉమ మహేశ్వరరావు,ఇబ్రహీపట్నం ఎసిపి శ్రీనివా స్‌రావు, సిఐ గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చల్లంగచూడు శ్రీవేంకటేశ్వరస్వామి

### 2024లో శుభాలు కలగాలని ఆలయాల్లో భక్తుల పూజలు

**శామీర్‌పేట, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సరంతో రత్నాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని వేలాది మంది భక్తులు విచ్చేసి దర్శించుకున్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంను నూతన సంవత్సరం తొలి రోజు కావటంతో వేలాదిగ భక్తులు విచ్చేసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం తెల్లవారు జాము నుంచే భక్తుల రాక ఆరంభమై రాత్రి వరకు భక్తుల రాకపోకలు కొనసాగటంతో రత్నాలయం అంత కూడ భక్తులతో కిటకిటలాడింది. ప్రతి ఏటా నూతన సంవత్సరం జనవరి 1న, అదే విధంగ వైకుంఠ ముక్కోటి ఏకాదశి రోజులల్లోనూ భక్తులు వేలాదిగ విచ్చేసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవటం ఆనవాయితీగ వస్తుంది. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలు, తూంకుంట మున్సిపాల్టీలోని భక్తులతో పాటు నగరంలోని పలు ప్రాంతాల నుంచి, సిద్దిపేట్, యాదాద్రి-భువనగరి జిల్లాల నుంచి పలు ప్రాంతాల వారు కూడ భక్తులు విచ్చేసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవటం జరుగుతుంది. సోమవారం నూతన సంవత్సరం ఆరంభంతో భారీ సంఖ్యలో భక్తులు విచ్చేయటంతో రత్నాలయ ప్రాంగంణంలో, అదే విధంగ రత్నాలయం బయట రోడ్డుకు ఆ ప్రాంతం అంత కూడ పూర్తిగ భక్తుల సందడి ఏర్పడింది. కొత్త సంవత్సరంలో అంత మేలు జరగాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని భక్తులు కోరుకోవటం జరుగుతుంది. చాలా మంది భక్తులు కుటుంబ సభ్యులతో రత్నాలయంకు విచ్చేసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవటం ప్రత్యేక పూజలు చేసి పాల్గొనటం జరిగింది. రత్నాలయం ఆలయం ట్రస్ట్ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ ఉండటానికి ముందస్తుగ ఏర్పాట్లు చేయటం జరిగింది. గంటల తరబడిగా బారులు తీరా భక్తులు క్యూలో నిలబడి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రత్నాలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణంలో ఉన్న గార్డెన్‌లో పిల్లల ఆటలతో ఉత్సాహంగ భక్తులు భక్తిపారవైశ్యంతో ఉత్సాహంగ గడిపారు.



శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

## విజయ గణపతి ఆలయంలో పూజలు



సికింద్రాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరం సందర్భంగా సీతాఫల్ మండిలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు ఆలయాలకు వచ్చి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. బ్రహ్మణబస్తీలోని విజయ గణపతి ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు లక్ష్మి, మానస, సాయికృష్ణ భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

సికింద్రాబాద్, జనవరి 1 ప్రభాతవార్త : నూతన సంవత్సరం సందర్భంగా మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పుష్పగుచ్చం అందజేసి బీఆర్ఎస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ యాదవ్‌చే కేక్‌కట్ చేయించి నూతన సంవత్సర వేడుకలు జరిపారు. ఈ కార్యాక్రమంలో గుర్రం పవన్ కుమార్‌గౌడ్ సాదం బాల్‌రాజ్ యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, సునీల్ ముదిరాజ్ శైలేందర్, జగదీష్‌గౌడ్, అశోక్‌చారీ, కృష్ణగౌడ్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తలసానికి గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి



అడ్డగుట్ట, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మారేడ్‌పల్లిలో నివాసం ఉంటున్న మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్),గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, నియోజకవర్గానికి చెందిన వివిధ బస్తీలు, కాలనీల ప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, కార్పోరేటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తలసానికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఆశలు నెరవేరాలని, సుఖసంతోషాలతో జీవించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు హన్మంత్ రావ్, సంతోష్, మహేశ్ యాదవ్, అశోక్ యాదవ్,ప్రవీణ్ రెడ్డి, కర్నాకర్ రెడ్డి, సుబ్బరాజు, శ్రీనివాస్ గౌడ్, వేణుగౌడ్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : బి.ఎన్.శ్రీనివాస్




1వ వార్డు సంజీవయ్య కాలనీలో వికాస్‌సిత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బిజెపి నేతలు బి.ఎన్.శ్రీనివాస్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 1 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కంటోన్మెంట్ 1వ వార్డు సంజీవయ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వికాస్‌సిద్ భారత్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్ కుమార్, కాలనీ అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 1, ప్రభాతవార్త : నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన కొత్త సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో ఉప కమీషనర్ ఎం.రవికుమార్, దుంబాల శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, దయాసాగర్, గుట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, కార్పోరేటర్ పన్నాల



నాచారం, జనవరి 1 ప్రభాతవార్త: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి నగరంలోని బీఆర్ఎస్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని కూడా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో నూతన సంవత్సర సంబురాలు చేసుకున్న పోలీసులు

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో నూతన సంవత్సర వేడుకలను చిక్కడపల్లి పోలీసులు సోమవారం నిర్వహించారు. ఆదివారం రాత్రి 12 గంటలకు స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య కేక్‌ను కట్ చేసి సిబ్బందికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నాగరాజు, మౌనిక, కోటేశ్వరరావు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాద మాఫియా రాజకీయాలను ఓడిద్దాం



అంబేద్కర్ విగ్రహం ఎదుట మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, జనవరి 1 ప్రభావార్త: మహర్ రెజిమెంట్ వీరుల పోరాట స్ఫూర్తితో మనువాద మాఫియా రాజకీయాలను ఓడించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణస్వరూప్ దళిత బహుజనులకు పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భీమా కోరేగావ్ మహర్ రెజిమెంట్ శౌర్య దివస్-206 విజయోత్సవాల సందర్భంగా ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట కార్యకర్తలు నిర్వహించిన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. ఛత్రపతి శివాజీ రాజ్యం కూలిపోయిన తరువాత నిర్మించుకున్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ విస్తరణలో దురాక్రమణ చేసుకున్న ఆర్యజాతి వారసులు పీష్వా వైదిక మతమనువాద వర్గం ఏర్పాటు చేసిన వర్ణ, కుల అమానవీయ హంతక దోపిడీ పీష్వా సామ్రాజ్యంపైన ఎస్సీ, ఎస్టీ, బిసి దళిత జాతులు ఐక్యంగా 1818, జనవరి 1న భీమా కోరేగాం రెజిమెట్ 500 మంది సైనికుల ఆధ్వర్యంలో తిరుగుబాటు చేసి 28 వేల మంది సైనికులను ఓడించి పీష్వా సామ్రాజ్యాన్ని సమాధి చేయడం జరిగిందన్నారు. నిమ్న జాతులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజికి రక్షణ విముక్తి అందించిన యోధులు మహర్ రెజిమెంట్ అని వడ్లమూరి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర వి.ఎల్.రాజు, నాయకులు మద్దెల ప్రవీన్‌కుమార్, బండారి లావణ్య, ఇటీకాల గణేష్, బుంగా జయరాజ్, కరుణాకర్, రాంచందర్ పాల్గొన్నారు.

## జిల్లెలగూడ సంద చెరువు కట్టపై ఏకలవ్య విగ్రహావిష్కరణ

సరూర్‌నగర్, జనవరి 1 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గల జిల్లెలగూడ సంద చెరువు కట్టపై ఏకలవ్య విగ్రహావిష్కరణ జరిగింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎరుకల సంఘం విజ్ఞప్తి మేరకు స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే, అప్పటి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెరువు కట్టపై ఏకలవ్య విగ్రహాన్ని ఏరా ్పటు చేయించారు. అయితే ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో సంఘం ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సబితా ఇంద్రారెడ్డి ఏకలవ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎరుకల సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యెగ్గె మల్లేషం, మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పోరెడ్డి పద్మా భాస్కర్‌రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, ఎరుకల సంఘం నాయకులు శ్రీనివాస్, సత్యనారాయణ, రఘు, నాగయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

## కెఎల్ఆర్‌కు బాలాపూర్ కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

సరూర్‌నగర్, జనవరి 1 ప్రభాతవార్త: మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంటెస్టెట్ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి బాలాపూర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ దళిత నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం కెఎల్ఆర్ దగ్గరకు తరలివెళ్ళిన టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్‌నింగని జంగయ్య, నాయకులు నీరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్, క్యారగారి శ్రీధర్ తదితరులు శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

## కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 1, ప్రభాతవార్త : కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బండి రమేష్ సోమవారం ఉదయం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తన నివాసం వద్ద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కూకట్‌పల్లిలో జరుగుతున్న విషయాలను బండి రమేష్‌ని అడిగి తెలుసుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బండి రమేష్‌కి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు పూర్తిగా అందే విధంగా చూడాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు.

## సిండికేట్ బ్యాంక్ ఎంప్లాయిస్ మాక్ సొసైటీ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక



హైదరాబాద్, జనవరి 1,ప్రభాతవార్త: సిండికేట్ బ్యాంక్ ఎంప్లాయిస్ మాక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం కాచిగూడలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడిగా సయ్యద్ ఇక్బాల్, ఉపాధ్యక్షుడిగా వెంకటి, కార్యదర్శిగా పరమేశ్వర్, కోశాధికారిగా వినోద్ ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా సభ్యుడిగా లక్ష్మయ్య ఎన్నికలల్లో విజయం సాధించగా నిజామాబాద్ జిల్లా నుంచి శ్రీకాంత్, వరంగల్ జిల్లా నుంచి వీరేశం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కెనరా బ్యాంక్ వర్కింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిబిడబ్ల్యు ఈయూ) జాతీయ కార్యదర్శి నరేష్‌బాబు, చైర్మన్ రమణ వీరిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆర్.శ్రీనివాస్, హన్మంత్‌రావు, వెంకటేశ్వర్లు, అబ్దుల్‌హాయ్, ఎస్.శ్రీను, దినేశ్, అనిల్, పవన్, శ్రీను నాయక్, వసంత సేనరాజు, మురళి, నవీన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ తమిళిసైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



గవర్నర్ డాక్టర్.తమిళిసై సౌందర రాజన్‌ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు కె.వెకంటేష్

చార్మినార్,జనవరి 1 ప్రభాతవార్త : రాష్ట్ర గవర్నర్ డాక్టర్.తమిళిసై సౌందర రాజన్‌ను సోమవారం చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంఛార్జీ, లాల్‌దర్వాజ శ్రీ మహంకాళీ దేవాలయం కమిటి మాజీ చైర్మన్ కె.వెంకటేష్ కలిసి నూతన సంవత్సరం శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

ఉప్పల్, జనవరి 1 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ హబ్సిగూడలో అయ్యప్ప గురుస్వామి నరేందర్, సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప పూజలు ఆనందోత్సవాలతో చేసుకోవడం అభినందనీయమన్నారు. అయ్యప్ప స్వాములకు తమ వంతు చేయూత అందిస్తామన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు డా.బి.వి.చారి, కార్యదర్శి సోమిరెడ్డి, లక్ష్మినారాయణ, చింతల లక్ష్మి, పవన్, సందీప్, పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## తోపుడు బండ్ల వ్యాపారుల సంక్షేమానికి కృషి

ఉప్పల్, జనవరి 1 ప్రభాతవార్త : ఉప్పల్‌లో తోపుడు బండ్ల వ్యాపారుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్‌కు చెందిన పలువురు తోపుడు బండ్ల వ్యాపారులు కాంగ్రెస్ పార్టీ నేత ఎం.పరమేశ్వర్‌రెడ్డిని కలిసి సత్కరించారు.

# వాడవాడలా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఖానాపూర్‌లోని బాప్టిస్టు చర్చిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

నార్సింగి, జనవరి 1 ప్రభాతవార్త : చెవులు చిల్లులు పడేలా సౌండ్‌బాక్సుల శబ్దం... వందలాది మంది యువతీ,యువకుల కేరింతలు, నృత్యాల మధ్య నూతన సంవత్సర వేడుకలను క్లబ్బులు, రీసార్టుల్లో ఘనంగా జరుపుకున్నారు. గండిపేట్ మండల పరిధిలోని పలు రీసార్ట్‌లలో వేలాది మంది ప్రజలు పాల్గొని, పాశ్చాత్య సంగీతాలకు అనుగునంగా అడుగులు వేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. నూతన సంవత్సరంలో తాము చేపట్టిన కార్యాలన్నీ విజయవంతమవ్వాలని వేడుకల్లో పాల్గొన్న ప్రజలు ఆకాంక్షించారు. ఈ సారి పోలీసుల నుంచి ఆంక్షలు పెరిగి పోవడంతో చాలా వరకు ప్రజలు తమ ఇళ్ల వద్దనే సౌండ్ బాక్సులు పెట్టుకొని కుటుంబాలు, కాలనీ సభ్యులతో కలిసి ఉత్సవాలను జరుపుకున్నారు. ఇక మహిళలు అయితే అర్ధరాత్రి నుంచే నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ, రంగు రంగుల రంగవల్లిలు వేయడంలో మునిగిపోయారు. 1 జనవరి 2024 12:00 కాగానే ఉత్సవాలలో ఉన్న వారంతా పెద్ద ఎత్తున హ్యాప్పీ న్యూ ఇయర్ అంటూ అరిచారు. అనంతరం భారీ కేక్‌లను కట్ చేసుకొని అందరూ మిఠాయిలు పంచకుని ఒకరికొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని ఆనందపరవశులయ్యారు. గండిపేట్‌మండల పరిధిలోని నార్సింగి, మంచిరేవుల, మణికొండ, పుప్పాలగూడ, నెక్‌నాంపూర్, హైదర్షాకోట్, పీరంచెరువు, కిస్మత్‌పూర్, బండ్లగూడ, గండిపేట్, ఖానాపూర్, వట్టినాగులపల్లి గ్రామాలలో ఎక్కడ చూసినా అర్ధరాత్రి సమయంలో కూడా పట్ట పగలు ఉండే రీతిగానే రోడ్లపై ప్రజలు గుంపులు గుంపులుగా కనిపించారు. ఖానాపూర్‌లోని బాప్టిస్టు చర్చిలో ఫాస్టర్ డేవిడ్ ప్రకాశ్, మల్లెల ప్రభాకర్, సంఘ కమిటీ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహా, ఉపాధ్యక్షులు పెద్దపులి శంకర్, కార్యదర్శి పెద్దపులి కిషన్, కోశాధికారి రామేశ్వరం దేవదాస్, కమిటీ సభ్యులంతా కలిసి కేక్ కట్ చేసుకొని తిన్నారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**మంత్రులకు కటౌట్లతో కొత్త సంవత్సరం శుభాకాంక్షులు**

కెపిహెచ్‌బి కాలనీ.. కూకట్‌పల్లి నియోజ కవర్గానికి చెందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంపైన్ కమిటీ కో ఆర్డినేటర్, మాజీ పిసిసి సభ్యులు నేతి శ్యాంసుందర్ వినూత్న రీతిలో ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీకి, రాహుల్ గాంధీకి తెలంగాణ రాష్ట్ర మంత్రులకు వినూత్న రీతిలో నేతన శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని సెక్రటరియేట్ వేదికగా చేసుకొని ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్కతో పాటు దాదాపు 16మంది తెలంగాణ మంత్రులతో కూడిన ఫ్లెక్సీలను పెద్దపెద్ద కటౌట్లను ఏర్పాటు చేసి కాంగ్రెస్ శ్రేణులను అబ్బురపరిచారు. తెలంగాణ సెక్రటేరియట్ ముందు దారి పొడవున కటౌట్లను ఏర్పాటు చేసి మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# బసవతాకరం ఆసుపత్రిలో "కార్టసెల్ థెరఫీ "చికిత్స

ప్రారంభించిన చైర్మన్ నందమూరి బాలకృష్ణ





హైదరాబాద్, జనవరి 1,ప్రభాతవార్త: క్యాన్సర్ రోగులకు ఎంతో ఉపయోగకరమైన కార్టసెల్ థెరఫీ ని రెండు తెలుగు రాష్ట్రాల్లోనే మొదటిసారిగా బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రి అందుబాటులోకి తెచ్చింది. ఈథెరఫీతో ఎంతో ఆధునిక జెనిటిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీని ఉపయోగించి రోగి శరీరంలోని టిసెల్‌కు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో దేనికి లొంగకుండా క్యాన్సర్ సెల్స్‌పై పోరాటం జరిపేలా చేస్తుంది. దీంతో లింఫోమా రకానికి చెందిన బ్లెడ్ క్యాన్సర్ల రకంతో బాధపడుతున్న రోగుల జీవనాన్ని పెంపొందించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈమేరకు సోమవారం బంజారాహిల్స్‌లోని ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా దీనిని ప్రారంభించారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఈథెరఫీని తెలుగు రాష్ట్రాల్లోనే మొదటి కేంద్రంగా బసవతారకం నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. క్యాన్సర్‌తో కూడిన జీవితం స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ తర్వాత రోగి జీవితం కష్టభరితమైనదిగా ఉంటుందని వ్యాధి వచ్చిన రోగులకు,వారి కుటుంబసభ్యులకు ప్రతిరోజు ఎన్నో ప్రశ్నలు, సందేహాలు కలుతుంటాయన్నారు. వారిలో తలెత్తే ప్రశ్నలకు సందేహాలను నివృత్తి చేసివారిలో నమ్మంతోపాటు సురక్షితభావన కలిగించడానికి వైద్యులు పనిచేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో అవసరమైన, అర్హులైన రోగులందరికీ ఈథెరఫీని అందుబాటులోకి తీసుకువస్తామని అవసరమైన వారుఈకేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈసందర్భంగా నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని చిన్నారులతో కలిసి కేక్‌కట్‌చేసి వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్‌సభ్యులు జెఎస్ఆర్ ప్రసాద్, సిఈవో కృష్ణయ్య, మెడికల్ అంకాలజీ హెచ్‌వోడి డా.సెంథిల్ రాజప్ప, అసోసియేట్ డైరెక్టర్ డా.కల్పనా రఘునాథ్, మెడికల్ సూపరిండెంట్ ఫణి కోటేశ్వర్‌రావు, డా.పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గంధంగూడ నుంచి శబరిమలకు వెళ్లిన స్వాములు



గంధంగూడలోని జ్ఞాన వేంకటేశ్వర దేవాలయం నుంచి శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వాములు

నార్సింగి, జనవరి 1 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధి గంధంగూడలో ఉన్న జ్ఞాన వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి 40.మంది అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. గురుస్వాముల ఆదేశానుసారం ఇరుముడులు కట్టుకొని స్వామియే శరణం అంటూ పెద్ద పెట్టు నినాదాలు చేస్తూ వెళ్లారు. ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఆలయ ప్రాంగాణమంతా అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో మారుమ్రోగింది. స్థానిక భక్తులు సైతం అయ్యప్పలకు కావాల్సిన ఏర్పాట్లు చేసి, సేవ చేసుకున్నారు. స్వాములందరిని జ్ఞాన వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. మండలం(40) రోజులు మాలధారులు నియమ, నిష్టలతో కఠినమైన నియమాలు పాటిస్తూ, చన్నీటి స్నానం చేస్తూ, అనుక్షణం అయ్యప్పను స్మరిస్తూ భక్తి సాగరంలో మునిగి తేలారు. తమలోని చెడును త్యజిస్తూ, మంచిని, భక్తిని అలవాటు చేసుకుంటూ ఇతరులకు ఆదర్శంగా స్వాములు నిలిచారు. స్వాములను సన్మానించిన వారిలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామచంద్రయ్య, ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్ కుమార్, నరేందర్ గురుస్వామి, సుధాకర్ గురు స్వామి, తలారి రమేష్, నవీన్ గురుస్వామి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధలు భరించలేక వ్యక్తి ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త : అప్పుల బాధలు భరించలేక ఓ వ్యక్తి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ భాను ప్రకాష్ కథనం ప్రకారం.. వీకర్ సెక్షన్ కాలనీకి చెంది ఆంజనేయులు (39) ద్విచ క్ర వాహనాలు కొనుగోలు చేసి వారికి రుణాలు ఇప్పిస్తుంటాడు.కాగా అప్పుల బాధలు ఎక్కువ కావటంతో తీర్చ లేక ఆంజనేయులు ఇంట్లోనే ఆదివారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్మకు పాల్పడ్డాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆంజనేయుల మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పోలీసులు ఆంజనేయుల మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆత్మహత్యకు పాల్పడిన ఆంజనేయులకు భార్య,ఇద్దరు పిల్లలు కలరు.ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తొంబై రెండు సంవత్సరాల వృద్ధుడిపై దాడి చేసి..

## నగదు దోచుకెళ్లిన పాత నేరస్థుడు అరెస్ట్





విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

చార్మినార్,జనవరి 1 ప్రభాతవార్త : కర్ణాకటకు చెందిన తొంభై రెండు సంవత్సరాల ఓ వృద్ధుడిపై దాడి చేసి 3500 రూపాయల నగదుతో పాటు రెండు గ్రాముల బంగారాన్ని దో చుకున్న పాత నేరస్థుడిని చార్మినార్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ చార్మినార్ డిఐ కె.బాల స్వామితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.కర్ణాటక రాష్ట్రానికి చెందిన సిద్దప్ప (92) తాళ పత్రాలు ఖరీదు చేయటానికి డిసెంబరు నెల 30వ తేదీన నాంపల్లి రైల్వే స్టేషన్‌లో రైలు దిగి మదీనా సమీపంలోని ఓ హోటల్ వద్దకు వచ్చాడు.ఉదయం ఆరు గంటల సమయంలో సిద్దప్ప హోటల్ వద్ద ఉన్నాడు.అదే సమయంలో పహాడి షరీప్ షహీన్‌నగర్‌కు చెందిన పాత నేరస్థుడు దస్తగిరి (22) సిద్దప్ప వద్దకు వచ్చి టీ త్రాగుదామని చెప్పి హోటల్ ప్రక్కకు తీసుకెళ్లాడు.తొంభై రెండు సంవత్సరాల వృద్ధుడైన సిద్దప్పపై దాడి జరిపి తాళ పత్రాలు ఖరీదు చేయటానికి తీసుకు వచ్చిన 3500 రూపాయల నగదుతో పాటు రెండు గ్రాముల బంగారాన్ని దోచుకుని దస్తగిరి అక్కడ నుంచి పరారీ అయ్యాడు.సిద్దప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని సోమవారం దస్తగిరిని అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద ఉన్న 1000 రూపాయలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.పాత నేరస్థుడైన దస్తగిరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు నమోదై ఉన్నాయి.ఈ కేసును చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా డ్రగ్స్‌విక్రేతతో సహా ఐదుగురు అరెస్టు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎసిపి శ్యామ్‌సుందర్

మలక్‌పేట్, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నిషేదిత డ్రగ్స్ విక్రయిస్తున్న మహిళతో పాటు ఐదుగురిని సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఛాదర్ ఘాట్ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసి వారి వద్ద నుంచి 8 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాదీనం చేసుకున్నారు. సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్‌పేట్ ఏసీపీ శ్యాంసుందర్ వివరాలను వెల్లడించారు. సంతోష్ నగర్ కాలనీకి చెందిన అయేషా ఫిర్దోష్ (21) బుంబాయిలో డ్రగ్స్‌ను కొనుగోలు చేసి నగరానికి తెచ్చి డ్రగ్స్ అవసరమైన వారికి సరఫరా చేసేది. నూతన సంవత్సర వేడుకలను పురస్కరింకొని మరమల బుంబాయికి వెల్లి ఎండీఎంఏ (అంఫెటమిన్) డ్రగ్‌ను తీసుకొచ్చింది. సైదాబాద్‌కు చెందిన 4గురి విద్యార్థులకు డ్రగ్స్‌ను విక్రయించేందుకు సోమవారం నల్గొండ చౌరస్తా వద్ద తచ్చాడుతోంది. విస్వసనీయ సమాచారం మేరకు సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఛాదర్ ఘాట్ పోలీసులతో కలిసి ఆమెను రెడ్‌హ్యాండెగా పట్టుకున్నారు. అనంతరం ఆమెను విచారించగా ఆమె వద్ద నిషేదిత ఎండీఏంఏ (అంఫెటమిన్) డ్రగ్స్‌ను స్వాదీనం చేసుకున్నారు. ఆమె ఇచ్చిన సమాచారంతో సైదాబాద్‌కు చెందిన కిజారుద్దీన్ అనాస్, ఎండి.అర్భాన్, ఆయుబ్ ఖాన్, షాబాజ్ షరీఫ్‌లను అరెస్టు చేశారు. ఇన్స్‌పెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ ఇన్స్‌పెక్టర్ సంజీవ్, టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ సైదబాబు పాల్గొన్నారు.

## ఆంగ్ల నూతన సంవత్సరంలో
# ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి



**శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని**

బేగంపేట జనవరి 1,ప్రభాతవార్త : ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ మాణిక్యాలమ్మ అమ్మ వార్ల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, అమ్మ వార్ల అనుగ్రహం, ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆయన సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పండితులు ఆయనకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పండితులు ఆయనకు తీర్ధ ప్రసాదాలను అందజేసారు. వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఆలయ కమిటీ సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణా శ్రీనివాస్ గౌడ్, అత్తెల్లి మల్లిఖార్జున్‌గౌడ్, కొసికే కిరణ్మయి, కిషోర్, సభ్యులు మహేష్ యాదవ్, మహేందర్, కిషోర్, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల
# సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి



**క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కమతం యాదగిరి**

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం అంబర్‌పేట నియోజవర్గంలోని గోల్నాక అడ్డ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎఐటియుసి) రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమశక్తిపై ఆధారపడి జీవిస్తున్న భవన నిర్మాణ కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్, వర్తింపజేయాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఇళ్ళులేని కార్మికులకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటిలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గణేష్, కాశయ్య, సి.హెచ్.శ్రీనివాస్, సహదేవ్, లింగస్వామి, రాము తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ బ్రాహ్మణ సేవాసంఘం
# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి వివేకానంద



పేట్‌బషీరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త : పేట బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన క్యాలెండరన్ సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కెపి వివేకానంద చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. అనంతరం వేదపండితులు ఎమ్మెల్యే వివేకానందకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల, కులాల అభ్యున్నతికై పనిచేసి వారికి సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేశామన్నారు. రాన్ను రోజుల్లో కూడా బ్రాహ్మణులకు అన్ని విధాలుగా నావంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్, ప్రధాన సలహాదారులు, సీనియర్ జర్నలిస్టు సర్వేపల్లి రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకట సుబ్రహ్మణ్యం, కోశాధికారి సంజీవరావు, ఉపాధ్యక్షులు శ్రీరామశర్మ చక్రధారి, గడ్డం రాంబాబు, కార్యదర్శులు సాయిరాం, శ్రీధరాచార్యులు, రాధాకృష్ణశర్మ, అచ్యుత్ ఫణీంద్ర, లక్ష్మీ కుమారి, మాలతి శ్రీనివాస్, అంజలి దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 91 వసంతాలు
# తెలుగు సినిమాకు జైజైలు వీసీడీ ఆవిష్కరణ



**91 వసంతాల తెలుగు సినిమాకు జైజైలు' గేయ రూపక వీసీడీని ఆవిష్కరిస్తున్న పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: సమీకృత (అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సారస్వత సంఘం అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు ఆధ్వర్యంలో రూపొందించిన '91 వసంతాల తెలుగు సినిమాకు జైజైలు' గేయ రూపక వీసీడీ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా భారత పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. ఇట్క్లా 29వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు సినిమా వీరాభిమాని, చిత్ర అభినందన విశ్లేషకులుగా, లఘు, డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాత, తెలుగు చిత్రసీమ కీర్తి పతాక తేజస్సును తెలిపే విభిన్న కార్యక్రమాలను, 62 వసంతాలుగా, దేశవిదేశాలలో వేలాది కార్యక్రమాలను నిర్వహించిన చరిత్ర డాక్టర్ కె.ధర్మారావుకు ఉందన్నారు. తొలి వీసీడీని శతాధిక చిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణకు అందించారు. కార్యక్రమంలో ఇట్క్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్‌రావు, లెఫ్ట్‌నెంట్ కల్నల్ డాక్టర్ కె.భాస్కర్‌రెడ్డి, హస్తకళా స్రష్ట పి.కమలప్రసాద్‌రావు, డాక్టర్ పి.విజయకుమూర్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పూర్వ జీఎం ప్రసాద్ సూరపనేని తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో శ్రీరాముడి అక్షింతలు పంపిణీ



నార్సింగి, జనవరి 1 ప్రబాతవార్త : గండిపేట మండలంలోని ఖానాపూర్, హైదర్షాకోట్ గ్రామాలలో హిందూ సంఘాల ప్రతినిధులు శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. పిల్లలు, పెద్దలు, వృద్ధులు అంతా పుర వీధులలో జైశ్రీరాం... జైజై శ్రీరాం... అంటూ నినాదాలు చేస్తూ ఇంటింటికి అక్షింతలను పంచిపెట్టారు. లక్ష్మీనారాయణ, సురేష్, రాజు తదితరులు మాట్లాడుతూ ఈ నెల 22.వ,తేదీన అయోధ్య రామ మందిరంలో హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట ఉందని, దాన్ని అందరూ టీవీలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా తప్పకుండా చూడాలని తెలిపారు. అలాగే ప్రతీ ఇంట్లో 5.దీపాలు వెలిగించి శ్రీరాముడికి నమస్కరించాలన్నారు. ఇప్పుడు ఇంటింటికి తిరిగి పంపిణీ చేసిన అక్షింతలను తమ ఇళ్లల్లో పూజ గదుల్లో పెట్టుకొని, పెళ్లిళ్లు జరిగితే వీటిని ఇతర అక్షింతలలో కలిపి నవ దంపతులను ఆశీర్వదించాలని సూచించారు. శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పిల్లలు, పెద్దలు పాల్గొని ఆ దేవదేవుడి కరుణా,కటాక్షాలకు పాత్రులయ్యారు.

# శ్రీవారి ఆలయానికి భక్తుల తాకిడి

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి వారిని 2024 నూతన సంవత్సరంను పురస్కరించుకుని సోమవారం పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం దృష్ట్యా ఆలయం అధికారులు పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమిషనర్ కె.రామాంజనేయులు వివరించారు.

## కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తలసాని సాయికిరణ్ యాదవ్

కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును కేటీఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేటీఆర్‌కు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# దుస్తుల పంపిణీ



**దుస్తులను పంపిణీ చేస్తున్న బండి అభిషేక్ ముదిరాజ్ తదితరులు**

సికింద్రాబాద్, జనవరి 1 ప్రభాతవార్త : నూతన సంవత్సర సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి అభిషేక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేదలకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. చిలకలగూడ గాంధీవిగ్రహం వద్ద సోమవారం దుస్తుల పంపిణీ కార్యాక్రమాన్ని చేపట్టారు. ముందుగా కెక్‌కట్ చేసి పంపిణీ చేశారు ఈ కార్యాక్రమంలో పాపలాల్, వాహిద్, దేవేందర్‌రెడ్డి, కిషోర్, సాయిమధుకర్, రవి, వెంకట్, నాని, శ్రీను, గౌస్, సతీష్, శ్యామ్, ఇమాన్యుల్, అన్విత్, జగత్‌రెడ్డి, సందీప్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సందర్శకుల హక్కులకు భంగం కలగొద్దు



**వినతిపత్రం సమర్పిస్తున్న హరిబాబు**

కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త : నాంపల్లి ఎగ్జిబీషన్‌లో సందర్శకుల, కొనుగోలుదారును వ్యాపారులు, నిర్వాహకులు గౌరవించాలని, వారి హక్కులకు ఎలాంటి భంగం కలుగకుండా చూడాలని వినియోగదారులు హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు ఎగ్జిబీషన్ సోసైటీ కార్యాలయంలో సెక్రటరీ బి. హనుమంతరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యాక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. శివకుమార్, వి.రవి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆకుల కవిలత, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు చొల్లెటి రమేష్ తదితరుల పాల్గొన్నారు.

# సమాజంలో ప్రైవేట్ సెక్యూరిటీల పాత్ర ఎంతో గొప్పది

**ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్**

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: సమాజంలో ప్రైవేట్ పబ్లిక్ ఆస్తులను రక్షించడంలో ప్రైవేట్ సెక్యురిటీల సేవలు మరువలేనివని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రముఖ వ్యాపారవేత్త, సాయిగ్రూప్స్ అధినేత డిఎస్.రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా హాజరైన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రస్తుత సమాజంలో ప్రైవేట్ సెక్యూరిటీ కీలకంగా మారిందని అన్నారు. అపార్ట్‌మెంట్ నుంచి మొదలుకుని ఏటీఎంబ్యాంక్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ ఆస్తులను సెక్యూరిటీ రక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4లక్షలు దేశవ్యాప్తంగా కోటిపైచిలుకు సెక్యూరిటీలు పనిచేస్తున్నారని అన్నారు. ఉద్యోగం కోసం కాకుండా ఉద్యోగ కల్పన కోసం అంకితభావంతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ సెక్యూరిటీ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మురహరిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, టికెఎం.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి



**మారేడ్‌పల్లి సుబ్రమణ్యస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, సంతోష్ యాదవ్, చొల్లేటి**

అడ్డగుట్ట,జనవరి 1 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, చొల్లేటి రమేశ్, తుకారాంగేట్ మీనా ఆసుపత్రి ఎండి డాక్టర్ ఉమా కాంత్‌లు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో జరిగిన పూజా వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సి.సంతోష్ యాదవ్, ధర్మకర్తలు, భాస్కర్, నర్సింగ్‌రావ్, గుజ నాగేందర్ యాదవ్, అలయ ప్రధాన అర్చకులు టీ.రాజేశ్వర శర్మ,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపిన బల్కంపేట

**ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులు**

సంజీవరెడ్డి నగర్, జనవరి 1, ప్రభాతవార్త : మాజీ మంత్రి, సనత్‌నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సోమవారం బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులు ముచ్చర్ల ఆంజనేయులు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.ఆంటోని, కరుణాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, కట్ట బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వకుళాభరణం శుభాకాంక్షలు

నాంపల్లి, జనవరి 1 ప్రభాతవార్త : సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని 6వ అంతస్తులో తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సరం 2024 శుభాకాంక్షలు తెలిపారు.

## మైనంపల్లి హనుమంతరావుకు శుభాకాంక్షలు



నిజాంపేట్, జనవరి 1, ప్రభాతవార్త : నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి సోమవారం మైనంపల్లి హనుమంతరావుని, కొలను హనుమంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం అన్ని డివిజన్‌లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు ఆయురారోగ్యాలతో పాటు సకల విజయాలను అందించాలని కొలను శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు.

# బేతాళ ప్రేయర్ చర్చీలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

జీడిమెట్ల, జనవరి 1, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్‌లో బేతాళ ప్రేయర్ చర్చీలో సోమవారం ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర కార్మిక నాయకులు చింతల నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. క్రిస్టియన్ సోదరులకు ఏదైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా ఆ యేసు ప్రభు దీవెనలు ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చీ పాస్టర్ మార్క్, సంఘం పెద్దలు కుమార, రమణ, దుర్గారావులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బాలగౌని బాలరాజ్‌గౌడ్, గణేష్‌చారి తదితరులు**

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గవర్నర్‌కు తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బాలగౌని బాలరాజ్‌గౌడ్, బీసీ సంఘాల రాష్ట్ర కన్వీనర్ కుందారం గణేష్‌చారిలు గవర్నర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సిఫార్సులు చేయాలని కోరారు.

## నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో
## చార్మినార్ వద్ద నూతన సంవత్సర వేడుకలు



**కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న సిపి శ్రీనివాస్ రెడ్డి**

చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త :హైదరాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చారిత్రక చార్మినార్ వద్ద నూతన సంవత్సరం వేడుకలు జరిగాయి. నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు పోలీస్ కమిషనర్లు రంగనాథ్, విశ్వ ప్రసాద్, దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య, అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్, చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్, చార్మినార్‌ఇన్‌స్పెక్టర్ చంద్ర శేఖర్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఉజ్జయినీ మహాకాళీ ఆలయానికి పోటెత్తిన భక్తులు



బేగంపేట జనవరి 1,ప్రభాతవార్త : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం ఉదయం నుంచి అమ్మ వారిని దర్శించుకునేందుకు జంట నగరాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి రావడంతో ఆలయం భక్తుల రద్దీతో నిండిపోయింది. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయంలో ముందస్తు ఏర్పాట్లు చేసారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఉదయం ప్రారంభమైన భక్తుల రద్దీ రాత్రి వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయంలో తీర్ధ ప్రసాదాలను అందజేసారు.

# 'కొంగర జగ్గయ్య స్మారక అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: శ్రీమానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సినీనటులు, పద్మభూషణ్, కళావాచస్పతి డాక్టర్ కొంగర జగ్గయ్య జయంతి సందర్భంగా వివిధ రంగాల ప్రతిభామూర్తులకు 'కొంగర జగ్గయ్య స్మారక అవార్డుల ప్రదానోత్సవం' కార్యక్రమం సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హన్మంతరావు కళావేదికలో నిర్వాహక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు బి.రాంచందర్‌రావు, రఘుశ్రీ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా నేటినిజం పత్రిక ఎడిటర్ బైస దేవదాస్ హాజరై పురస్కారాలను ప్రముఖ సినీనటులు ఆనందచక్రపాణి, ప్రముఖ కవి, సినీనటుల మాయకుంట్ల నారాయణరెడ్డిలకు అందించారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ లలితవాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీకవి మౌనశ్రీ మల్లిక్, కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షుడు రాధా కుసుమ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బహుభాషా కవిసమ్మేళనం జరిగింది.




**చర్చిలో ప్రత్యేక ప్రార్థలను నిర్వహిస్తున్న పాస్టర్లు సుమంత్, అధ్యక్షులు లూథర్**

# చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు

తార్నాక, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శాంతినగర్‌లోని బాప్టిస్ట్ చర్చిలో సోమవారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. వందలాది మంది క్రైస్తవులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సమంత్‌కుమార్, అధ్యక్షులు మార్టిన్ లూథర్, కార్యదర్శి దేవిడ్ రాజ్, కోషాధికారి ప్రసాద్, ఉపాధ్యక్షుఉ మనష్షే, సహాయకార్యదర్శి ఎం.పాల్,సహాయకోషాదికారి రిచర్డ్ సన్, ఇంచార్జీలు లూథర్‌లీ, మౌజోస్, సునీర్, ప్రేమ్‌కుమార్,ఆనంద్, సత్యానందంతో పాటు వందలాదిగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థలలో పాల్గొన్నారు.

**విజయపురి కాలనీ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు...ప్రత్యేక ప్రార్ధనలు**

విజయపురి కాలనీ సౌత్‌లాలాగూడలోని బాప్టీస్ చర్చ్‌లో కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం ప్రత్యేక ప్రార్థలను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చర్చిలో ప్రార్ధనలతో పాటు ప్రత్యేక భక్తి గీతాలు పాడారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పి.జీ ప్రకాశం, పాస్టర్ రెవ.డా.విల్సన్ పాల్, ప్రసిడెంట్ పురుషోత్తం, కార్యదర్శి విక్టర్ నవీన్ కుమార్, కోషాది కారి డా. టి.ఏసుపాదం, ఉపాధ్యక్షులు కే.జే జాషువా, జాయింట్ సెక్రటరీ జాన్సన్ పాకాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యమూర్తి దస్తూరి
# తెలుగు ఫాంట్ ఆవిష్కరణోత్సవం



**సత్యమూర్తి తెలుగుఫాంట్‌ను ఆవిష్కరిస్తున్న కొండలరావు, పద్మనాభరావు, పురుషోత్త్‌కుమార్, లంక, తదితర**

రవీంద్రభారతి, జనవరి 1 ప్రభాతవార్త : సత్యమూర్తి జాతీయ, అంతర్జాతీయస్థాయిల్లోనూ కార్టూన్‌లకు ప్రసిద్ధిగా విశ్వవ్యాప్తంగా గొప్ప కార్టూనిస్టుగా ఖ్యాతినార్జించారని దూరదర్శన్ మాజీ అడిషనల్ డీజి డా. ఆర్.అనంతర పద్మనాభరావు అన్నారు. ఆయన ఎన్నో ప్రముఖ పత్రికల్లో వెయ్యనటువంటి కార్టూను లేదంటే అతిశయోక్తి కాదన్నారు. కార్టూన్లు అన్ని సందర్భాల్లోనూ మనకి వినోదాన్ని, మనఃశాంతిని కలిగించే నవ్వుపెట్టె వంటివని, సత్యమూర్తి దాంపత్య జీవితంలోని సొబగుల్ని, రహస్యాలను, కుటుంబ సంబంధిత సమస్యలు, కోణాలను కార్టూన్ల రూపంలో ప్రతీఒక్కరికీ సులువుగా అర్ధమయ్యేరీతిలో చూపించి నవ్వుల పువ్వులు వికసింపజేసి కురిపించి తన్మయుల్ని చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సారిపల్లి కొండలరావు సారధ్యంలో యువకళావాహిని ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ కార్టూనిస్టు, ప్రచార చిత్రకారుడు బి.వి.సత్యమూర్తి 85వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది

## టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండీని
# కలిసి విద్యుత్ అకౌంట్స్ అధికారులు



**సిఎండీకి పుష్పగుచ్చం అందజేస్తున్న అంజయ్య, వీరస్వామి, వెంకటేశ్వర్లు**

హైదరాబాద్, జనవరి 1,ప్రభాతవార్త: విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (విఏవోఏటి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండీ బాధ్యతలు స్వీకరించిన ముషారఫ్ ఫారుఖీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా సిఎండీ మాట్లాడుతూ సంస్థమనుగడకు ఉద్యోగులందరూ కష్టపడి పనిచేసి వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్ డి.వీరస్వామి, సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, స్టేట్ ఫైనాన్స్ సెక్రటంరీ పి.అనిల్, వి.పరమేష్, మురళయ్య, హరీష్‌కుమార్, జానయ్య, బి.శ్రీనివాస్, నాగరాజు, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన టిటిడి

సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంకు సోమవారం వేలాది మంది భక్తులు విచ్చేశారు. నూతన వస్త్రాలను ధరించిన భక్తులు భక్తి శ్రద్ధలతో గోవిందనామాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి దర్శించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు పాల్గొన్నారు. ఆంగ్ల సంవత్స రాన్ని పురస్క రించుకుని భక్తులకు ఏలాంటి అసౌక ర్యం ఏర్పడకుండా సబ్బంది అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. దేవాలయంలో తెల్ల వారు ఝామున శ్రీవారికి తిరుప్పవై, శుద్ధి, తోమాల సేవ, అర్చన తదితర కార్యక్రమాలను ఘనంగా జరిగాయి. భక్తులకు తీర్ధ ప్రసాదాల వితరణ జరి గింది. టిటిడి డిప్యూటి ఈవో రమేష్‌బాబు, ఉద్యో గులు, సిబ్బంది సేవా కార్య క్రమాలను నిర్వహించారు.

## శ్రీరామ నామం పరమపుణ్య ధామం

### ఇంటింటికి పూజిత అక్షింతల వితరణ



మంబాపూర్‌లో పూజిత అక్షింతలను వితరణ చేస్తున్న భక్తులు

**పెద్దేముల్, జనవరి 1, ప్రభాతవార్త:** శ్రీరామ నామం పరమపుణ్య ధామమంటు గ్రామాలలో రామ నామం మారుమోగుతోంది. మండలంలోని ఆయా గ్రామాలలో అయోద్య రాముని పూజిత అక్షింతలను భక్తులు ఇంటింటికి తిరిగి వితరణ చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో పూజిత అక్షింతలను వితరణ చేశారు. ఈ సందర్బంగా భక్తులు రాము సాగర్, మారుతి చారీ మాట్లాడుతూ ఎన్నో ఎళ్ళ కళ అయోధ్యలో సాకారం కావడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. శ్రీరాముని మందిరం పూర్తి కావడంతో పాటు ఈ నెల 22న ప్రాణ ప్రతిష్ట చేసుకోవడం హార్షనీయమని అన్నారు. ప్రతిఒక్కరు శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామాల, పట్టణాలలో ప్రతి నిత్యం రామ నామ సంకీర్తనలను కీర్తించడం అభినందనీయమని అన్నారు. మల్లేష్, మహేష్, నరేష్, ప్రశాంత్, లాలు, అనిల్, నాని, బాలు, చందు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : సరళ



క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న బుయ్యని సరళ

**పెద్దేముల్, జనవరి 1, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుడ్యాన్ని కలిగిస్తాయని కాంగ్రెస్ నాయకురాలు బుయ్యని సరళ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం నాగులపల్లిలో బిఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంటును స్థానిక యువనాయకులతో కలిసి బుయ్యని సరళ ప్రారంభించారు. ఈ సందర్బంగా బుయ్యని సరళ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. అంతేగాకుండా క్రీడలతో స్నేహ సంబంధాలు బలపడతాయని అన్నారు. టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి రియాజ్, అశోక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు చేరుకున్న అయోధ్య రాములోరి అక్షింతలు



అక్షింతలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

**మాడ్గుల, జనవరి01, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని పలు గ్రామాలకు అయోధ్య రామమందిరం నుండి ప్రతి గ్రామానికి అక్షింతలు అందించాలని భావించిన ట్రస్టు సభ్యులు సోమవారం మండలంలోని ఆర్కపల్లికి చేరుకున్నాయి. ఈ కార్యక్రమాని ఉన్నత పాఠశాల నుండి శివలాయం పూజారి సాయిబాబ శర్మ వేద మంత్రోచ్చరణంలో అక్షింలను శివలాయం వరకు తీసుకొచారు. రామభక్తులు భజనతో ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ జంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిర్స వాడ శ్రీనివాస్, కల్లు తిర్పతిరెడ్డి, బిజెపి జిల్లా నాయకులు దండు శ్రీనివాస్‌గౌడ్, రాంశషన్‌జీ, దుర్గరాం రమేష్, ఆర్ఎంపి నర్సింహ్మా, యాదయ్యచారి, తోలు తిర్పతయ్య, తోలు బిక్కయ్య, బిక్కయ్య, దండు మహేష్‌గౌడ్, దండు తిర్పతయ్యగౌడ, లకుమారపు వెంకటయ్య, అకుతోట జగన్‌గుప్త, ఎపి జంగయ్యగుప్త తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరామ స్వర్శ పూజిత అక్షింతల ఊరేగింపు

**శంకర్‌పల్లి, జనవరి 01 ప్రభాతవార్త:** అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరామ స్వర్శ, పూజిత అక్షింతల ఊరేగింపు సోమవారం నాడు శంకర్‌పల్లి మున్సిపాలిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు అందరు కూడా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జనవరి ఒకటి నుంచి 15 వరకు కొనసాగుతుందని ట్రస్ట్ వర్గాలు తెలిపాయి. ఈ రోజుల్లో ప్రతి గడప గడపకు శ్రీరాములు వారి అక్షింతలు అందరికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

### నూతన సంవత్సరంలో

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**-నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి**

**కొల్చారం, జనవరి 1 ప్రభాతవార్త:** దేవుని ఆశీస్సులతో నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటు న్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమ వారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. నిస్సి ప్రార్థన మందిరంలో నిర్వహిం చిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, సర్పంచి బండి సుజాత రమేష, పాస్టర్ పాల్‌చందర్, పైతర ఎంపీటీసీ ఎల్లయ్య లతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్‌గుప్త, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సురేష్, రంగంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు తలారి దుర్గేష్, పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గేష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, ఎల్లేశం, కంచర్ల నాగరాజు, సోమన్నగారి భానుప్రకాష్‌రెడ్డి, ఎలుక గంగయ్య, సోమ నర్సింలు, పుల్లబోయిన మల్లేశం, బాలరాజ్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సదరం శిబిరాల ఖరారు

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** దివ్యాంగులకు జనవరి నెలలో సదరం శిభిరాలను నిర్వహించేందుకు డిఆర్‌డిఏ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని ఘట్‌కేసర్ ఎంపిడిఒ వై.అరుణ తెలిపారు. మేడ్చల్ జిల్లాలో సదరం క్యాంపులు మెడికల్ బోర్డు ద్వారా జనవరిలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నారని తెలిపారు. ఈమేరకు మేడ్చల్ డిఆర్‌డిఒ కె.పద్మజారాణి సదరం క్యాంపుకు తేదీలను ఖరారు చేశారు. మల్కాజ్‌గిరిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం శిభిరాలు జరుగుతాయని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 4, 18 తేదీలలో చెవుడు, కంటిచూపు లోపాలకు సంబంధించిన దివ్యాంగులకు పరీక్షలు చేస్తారని ఈనెల 11, 25 తేదీలలో మానసిక అనారోగ్యం సంబంధించిన వ్యాధులకు పరీక్షలు చేసి వికలాంగత ధృవపత్రాలను జారీ చేస్తారని తెలిపారు. క్యాంపుకు వచ్చే దివ్యాంగులు మీసేవ ద్వారా బుక్ చేసుకున్న సదరం స్లాట్, ఆధార్‌కార్డు, పోటో, మెడికల్ రిపోర్ట్స్‌తో ఆయా తేదీలలో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ఎంపిడిఒ అరుణ సూచించారు.



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షాలు తెలియజేస్తున్న మండల నాయకులు



మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెలిపిన పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి



నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న చిన్నారులు

# ఘనంగా 2024 వేడుకలు

**బంట్వారం, జనవరి 01, (ప్రభాతవార్త) :** సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని మండల ఎంపీపీ ప్రభాకర్, సర్పంచ్‌ల సంఘం అద్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ పీ సునితా రెడ్డిలను నగరంలోని వారి నివాసాలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షాలు తెలియజేశారు. ఇదే సందర్బంగా మండలానికి సం బందించిన పలు అభివృద్ధి పనుల కొరకు విన్నవించినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బర్కత్‌పల్లి నర్సిములు, ఆలంపల్లి శ్రీనివాస్, నప్పరి ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

### మేడ్చల్‌లో ఎమ్మెల్యేకు..

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 1, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు సోమవారం మేడ్చల్ నియో జకవర్గ శాసన సభ్యుడు చామకూర మల్లారెడ్డిని కలిసి నూతన సం వత్సర శుభాకాంక్షాలు తెలిపారు. బోయినపల్లిలోని ఎమ్మెల్యే నివాసానికి పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెలిపామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షాలు తెలిపిన మున్సిపల్ చైర్మ న్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు నర్రీ కాశయ్య, బి. జగన్‌మోహన్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లెడు చౌదరిగూడలో..

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 01, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. 2023సంవత్సరానికి వీడుకోలు తెలిపి 2024సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో గల దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సంవత్సరం మొత్తం సుఖసంతోషాలతో ఉండాలని దేవుళ్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజ ప్రతినిధులు తదిరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ రూరల్‌లో..

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 1, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. 31 డిసెంబర్ రాత్రి 2023 సంవత్సరానికి వీడ్కోలు నూతన సంవత్సరం 2024కు స్వాగతం పలుకుతూ జనాలు సంబరాలు జరుపుకున్నారు. మద్యం షాపులు, బేకరిల వద్ద కేక్‌ల కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి. న్యూయర్ వేడుకల్లో భాగంగా కేక్‌లు కట్‌చేశారు. ఒకరినొకరు న్యూయర్ శుభాకాంక్షాలు తెలుపుకున్నారు. న్యూయర్ వేడుకల్లో భాగంగా ఇండ్ల ముందు నూతన సంవత్సరానికి స్వాగతం అంటూ మహిళలు, యువతులు ముగ్గులు వేశారు. వీధుల్లో మహిళలు న్యూయర్‌కు స్వాగతం పలుకుతూ ముగ్గులతో ముంచేత్తారు.

### కొందుర్గులో..

**కొందుర్గు, జనవరి 1, (ప్రభాతవార్త) :** మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి సంవత్సరానికి స్వాగతం చెప్పటానికి అనేక మంది యువకులు అర్థరాత్రి వరకు పార్టీలు చేయించుకుంటూ డ్యాన్సులు చేస్తూ సంతోషంగా గాడిపారు. కొత్త సంవత్సరం ప్రారంభం కాగానే కేకులు కట్ చేసి పంచిపెట్టారు. టాపాసులు కాల్చి సంబరాలను జరుపుకొన్నారు.. సోమవారం నాడు ఆదివారం రాత్రి వైన్‌షాపులు, మటన్, చికెన్ దుకాణాలు, బ్రేకరిలు, మిఠాయి దుకాణాలు ఎంతో కిటకిటలాడినాయి. నూతన సంవత్సరం పురస్కరించుకొని దేవాలయాల్లో చర్చిలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముగ్గులు వేస్తున్న మహిళలు

### కొడంగల్‌లో..

**కొడంగల్, జనవరి 1ప్రభాతవార్త** నూతన సంవత్సర వేడుకలను కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతు నూతన సంవత్సరం 2024కు స్వాగతం పలుకుతు వివిధ పాఠశాలల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అర్ధరాత్రి నుంచే ప్రారంభమైన నూతన సంవత్సర వేడుకలు సోమవారం తెల్లవారుజాము వరకు అనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఒకరికొకరు ఆలింగనంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే నూతన సంవత్సరం సందర్బంగా సోమవారం ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గలతో అలంకరించి పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ప్రసిద్ది గాంచిన శ్రీమహలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వేకువజాము నుంచే భక్తులు, పట్టణవాసులు పెద్ద సంఖ్యలో చేరుకొని పూజలు నిర్వహించారు. అలాగే కొడంగల్ మండల శివారులోని కర్నాటక రాష్ట్ర సరిహద్దులోని మొతక్‌పల్లిలోని శ్రీభలభీమసేన ఆలయానికి ప్రజలు పోటేత్తారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మొతక్‌పల్లి భలభీమసేన ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



దామరగిద్దలోని నూతన అపోస్తులిక చర్చీల్లో ప్రత్యేక ప్రార్థలను చేస్తున్న దృశ్యం

## కొత్త సంవత్సరంతో కిక్కిరిన చర్చీలు, ఆలయాలు

**చేవెళ్ల, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం వేడుకలు చాలా ఘనంగా ప్రారంభమైయ్యాయి. డిసెంబర్ 31 సాయంత్రం నుంచే చిన్నా పెద్దా అని తారతమ్యం లేకుండా న్యూ ఇయర్ వేడుకలకు ఘనంగా స్వాగతం పలికేందుకు అంతా ఎదురు చూశారు. అర్థరాత్రి 12 గంటలు అవ్వగానే బాణా సంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్త సంవత్సరం వేడుకలకు పలు ఆలయాలు చర్చీలు ముస్తాబయ్యాయి. చర్చీల్లో క్రైస్తవులు కొత్త సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద, చేవెళ్ల, ముడిమ్యాల, ఆలూర్ తదితర గ్రామాల్లోని చర్చీల్లో రాత్రి 9 గంటల నుంచే క్రైస్తవులు చర్చీకి వెళ్లి ప్రత్యేక ప్రార్థనల్లో నిమగ్నమయ్యారు. దైవ వాక్యాన్ని పఠించి ప్రార్థనలో గడిపారు. అనంతరం ఒకరినొకరు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు పంచుకున్నారు. ఎప్పటిలాగే చర్చిల్లో ప్రామిస్ కార్డులు తీసుకున్నారు. రాత్రంతా పిల్లల నుంచి పండు ముసలి వరకు ప్రార్థనలు చేస్తూ చర్చీల్లో గడిపారు. ఇక ఇదే ప్రాంతంలోని ఆలయాలు కూడా భక్తులతో కిటకిటలాడాయి. చాలా మంది భక్తులు కొత్త సంవత్సరం సందర్భంగా తమ ఇష్ట దైవానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చిన వారికి ఒకరునొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మొత్తానికి కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ న్యూ ఇయర్‌కు ఘనంగా స్వాగతం చెప్పారు. పాత జ్ఞాపకాలను వదిలేసి కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు కొందరు తీర్మానించుకున్నారు.

## శబరిమలకు బయలు దేరిన అయ్యప్ప దీక్ష స్వాములు



శామీర్‌పేటలోని శ్రీవీరభద్రస్వామి ఆలయం వద్ద అయ్యప్పమాల దీక్ష స్వాములు పూజలు చేసి శబరిమలకు బయలు దేరుతున్న దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 1, ప్రభాతవార్త** మండల కేంద్రమైన శామీర్‌పేటలోని శ్రీవీరభద్రస్వామి ఆలయం వద్ద అయ్యప్ప దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు చేసి శబరిమలకు బయలు దేరారు. సోమవారం ఉదయం శామీర్‌పేటలోని శ్రీవీరభద్రస్వామి ఆలయంలో అయ్యప్ప దీక్ష స్వాములు పూజలు చేసి ఇరుముడులు కట్టుకున్నారు. ప్రభాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో 25మంది అయ్యప్ప దీక్ష స్వాములకు సత్యం గురుస్వామి ఇరుముళ్లు కట్టగ వారు అంత బస్సులో శబరిమలకు బయలు దేరారు. అదే విధంగ పద్మారావు గురుస్వామి ఆధ్వర్యంలో 9మంది స్వాములకు సత్యం గురుస్వామి ఇరుముళ్లను కట్టగ శబరికి బయలు దేరి వెళ్లారు. శామీర్‌పేటలోని శ్రీవీరబద్రస్వామి ఆలయ ప్రాంగణం అంత అయ్యప్పస్వాముల శరణు ఘోషతో మారుమోగింది. అయ్యప్ప దీక్ష స్వాములు శబరిమలకు బయలు దేరటంతో ఆ స్వాముల కుటుంబ సభ్యులు విచ్చేయటంతో ఆ ప్రాంతం అంత కూడ సందడిగ మారింది. అయ్యప్ప స్వాములు మాలలు ధరించి పూజలు నిర్వహించి శబరిమలకు వెళ్తూ స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ ఇరుముళ్లతో బయలు దేరారు



2024 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు, ప్రతినిధులు

## ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మెన్ కత్తి వెంకటస్వామి

**షాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మెన్ కత్తి వెంకటస్వామి తెలిపారు. సోమవారం మండల పరిదిలోని నాగర్‌గూడలోని అక్షర టాలెంట్ స్కూల్‌లో 2024క్యాలెండర్‌ను సంఘం రాష్ట్ర కార్యదర్శి రాముగౌడ్, జిల్లా అధ్యక్షుడు గంగపురం ఆంజనేయులుగౌడ్, కార్యదర్శి శేఖర్‌లతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అక్షర టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజుగౌడ్, సర్పంచ్‌లు కృష్ణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగర్‌గూడలో 2024క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీం భరత్, టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, నాయకులు ఆశ్వక్‌అలీ, రాంచెందర్, వేణుగోపాల్, భార్గవ్‌రామ్, నర్సింలు, చెన్నయ్య తదితరులు ఉన్నారు.

ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు లింగం తెలిపారు. సోమవారం షాబాద్‌లోని ముదిరాజ్ భవన్‌లో సంఘం నాయకులతో కలిసి 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి మాసయ్య, సంఘం నాయకులు పాలమాకుల జంగయ్య, కూర వెంకటయ్య, బాల్‌రాజ్, వెంకటయ్య, రాంచంద్రయ్య, శ్రీనివాస్, జనార్దన్, వెంకటయ్య, సుభాష్ తదితరులు ఉన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలి



ఎస్ఆర్ గ్రాండ్‌హోటల్‌ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 1, ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌రోడ్డులో బానోత్ రమేశ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ గ్రాండ్ హోటల్‌ను సోమవారం ఆమె ప్రారంభించారు. వినియోగదారులకు అభిరుచికి అనుగుణంగా ఆహారం, అల్పాహారం అందించాలని ఆమె సూచించారు. హోటల్‌లో శుచి, శుభ్రత పాటించి నాణ్యతను పాటించాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ బత్తుల నరేశ్‌యాదవ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, నాయకులు అబ్బగౌని నాగరాజుగౌడ్, బర్ల హరిశంకర్, పల్లె విజయ్‌గౌడ్, ఖలీల్ అక్రమ్, ఫయిమ్, సందీప్, విజయ్, రాధాకృష్ణారెడ్డి, సాయి, నంబియార్ తదితరులు పాల్గొన్నారు.

## కేతకి ఆలయాన్ని దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి

**ఝరాసంగం, జనవరి 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుండి దక్షితణ కాశీగా భక్తులతో నిత్య పూజలందు కుంటున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం కేంద్ర సహాయ మంత్రి భగవత్‌కూభా దర్శించుకున్నారు. ఆలయానికి చేరు కున్న కేంద్ర సహాయ మంత్రిని అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భగవత్ కూభా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు భగవత్ కుభాకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బసయ్యస్వామి, వీర్ సంగయ్యస్వామి, మల్లికార్జునస్వామి, రికార్డ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సర్పంచులు

## సర్పంచుల పదవీకాలం పొడిగించాలి

**షాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** జనవరి 31వరకు సర్పంచుల పదవి కాలం ముగుస్తున్నందున సర్పంచుల పదవికాలం ఎన్నికలు పూర్తి అయ్యేవరకు పొడిగించాలని సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొండ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం షాబాద్ మండల సర్పంచుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సర్పంచుల పదవికాలన్ని పొడిగించాల ని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, దర్శన్, జంగయ్య, వెంకటేష్, లింగం, నాయకులు రవీందర్, రాజేందర్‌రెడ్డి, పాండు, సత్యం తదితరులు ఉన్నారు.

## చెరువు భూమిని కబ్జానుండి కాపాడండి




దోమ కార్యాలయము ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

**దోమ జనవరి 1 ప్రభాతవార్త.** ప్రభుత్వ భూములను కాపాడవలసిన బాద్యత అదికారులపై ఉందని సిపిఎం పర్గి నియెజకవర్గం అద్యక్షులు వెంకటయ్య అన్నారు. దోమ మండల పరిదిలోని దిర్సంపల్లి గ్రామ శివారులో కొచ్చెవురు శిక్కం భూమిని కబ్జాకు గురు కావడంతో అట్టి భూమిని విడిపించాలని కోరుతూ దోమ తహసిల్‌దార్ కార్యాలయము ముందు దర్నా చేశారు. ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ గ్రామ శివారులో ఉన్న చెరువు వల్ల చుట్టు ప్రక్కన గల గ్రామ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా శిక్కం భూమిని కబ్జా చేస్తున్నారని అన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అదికారులు తక్షణమే చెరువు శిక్కం భూమిని పరిశీలించి కాబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈవిషయంపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయములో జరిగిన ప్రజాదర్బార్‌లో కూడ పిర్యాదు చేసినట్లు తెలిపారు. కాబ్జా నుండి విడిపించ కుంటే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ సిపిఎం దోమ మండల అద్యక్షులు సత్యయ్య, వెంకట్‌రాములు, దిర్సంపల్లి గ్రామ రైతులు పాల్గోన్నారు.

## కంచలేని ట్రాన్స్‌ఫార్మర్

### విద్యుత్ షాక్‌తో రెండు మేకలు మృతి



మృతి చెందిన మేకలను పరిశీలిస్తున్న సర్పంచ్ రాజిరెడ్డి

**దోమ, జనవరి 1 ప్రభాతవార్త,** ట్రాన్స్‌పార్మర్‌ల దగ్గర వెంటనే కంచెను ఏర్పాటు చేయాలని దోమ గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. దోమ గ్రామపంచాయతీ అనుబంద గ్రామము ఉదన్‌రావుపల్లిలో గోల్ల ఎల్లయ్య పొలములో ఉన్న ట్రాన్సపార్మర్‌కు కంచె లేకపోవడంతో ఆయన రెండు మేకలు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాయి. ఈ విషయం పైట్రాన్సపార్మర్, మృతి చెందిన మేకలను పరిశీలించారు. ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ విద్యుత్ అదికారుల నిర్లక్ష్యం వల్ల మూగ జీవులు మృత్యువాత పడుతున్నాయని విమర్శించారు. దోమ మండల విద్యుత్‌అదికారి కిషోర్‌తో పోన్‌లో సంప్రదించి వెంటనే ట్రాన్సపార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని ట్రాన్సపార్మర్ వల్ల మృత్యువాత పడిన మేకల బాదితుడు ఎల్లయ్యకు 40 వేలు ఆర్థిక సహాయం అందించాలని అన్నారు

## నర్సరీలో ఎండిపి మొక్కులను నీరు

**చౌటకూరు, జనవరి 1, ప్రభాతవార్త:** మండలంలోని బద్రిగూడంలోని నర్సరీలో పెంచుతున్న మొక్కలకు నీరు పట్టించుకోకపోతుండటంతో ఎండు దిశకు చేరుకుంటున్న విషయాన్ని 'ప్రభాతవార్త' డిసెంబరు 31న నర్సరీలో ఎండుతున్న మొక్కలు, పట్టించుకోని పంచాయతీ పాలకులు శీర్షికతో సమస్యను వెలుగులోకి తెచ్చిన విషయం విధితమే. వార్తా కథ నానికి స్పందించిన పాలకులు నర్సరీలో ఎండిపోతున్న మొక్కలకు నీరు పట్టించారు. ఎండిపోతున్న మొక్కలు పంచాయితీ పాలకులు నీరు పట్టేలా చేసిన ప్రభాతవార్తకు గ్రామస్థులు ప్రత్యేకంగా అభితనందించారు

## ప్రజాపాలనలో .... తెలంగాణ తొలితరం ఉద్యమనాయకుల ఆవేదనలు....!

**హుస్నాబాద్, జనవరి 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో తెలంగాణ తొలితరం ఉద్యమాలు చేసినవారు తమ ఆవేదన వెళ్లగక్కుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తు ఫారంలో చివరన ఇందిరమ్మ ఇళ్లపథకానికి సంబంధించిన కాలంలో రెండవ నంబర్ లో ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారి పేర్లు తెలపాలని సూచించిన మీదట హుస్నాబాద్ ప్రాంతంలో 1969 కాలంలో మొదలైన తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో పాల్గొని 'లాణా(గడపతొక్కిన వారు కూడా చరిత్ర చెపుతోంది. ఈ విషయంలో హుస్నాబాద్ ప్రాంతంలో నుండి పట్టణానికి చెందిన గంగం తిరుపతిరెడ్డి, బొప్పిశెట్టి ప్రసాద్‌తో సహా పలువురు ఉద్యమాల్లో మరుకుగా పాల్గొన్నట్లు వారు చెబుతున్న మాటను బట్టి అవగతమవుతోంది. ఆనాడు హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్ ఏర్పడి ఎస్ఐగా మంగిశెట్టి విధుల్లో ఉన్నారని, అప్పటి తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న వారు వివరిస్తున్నారు. అనంతరం తాము విజయవాడలో ఉద్యమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన క్రమంలో అక్కడా తమను నిర్బందించారని చెప్పారు. అలాగే కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సమావేశం ఉండగా తాము హుస్నాబాద్‌లో ఒక ప్రైవేట్ బస్‌ను తీసుకుని వెళుతుండగా కరీంనగర్‌లో నిర్బంధించి ఐదు రోజులు బంధిఖానాలో వేశారని, కనీసం అపుడు ఏ పోలీస్‌స్టేషన్‌లోనూ తమపై కేసులు నమోదు చేయకుండా వదిలేసారని ప్రస్తుతం ఈ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 250 చదరపు గజాల స్థలం ఇస్తామని పేర్కొనడంతో తమకు ఉద్యమాల్లో పాల్గొన్నా ఉపయోగం లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై రాష్ట్ర రవాణాశాఖ, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వారు తమ గోడును వెళ్లబోసుకుని న్యాయం చేసేలా చూడాలని వారు అభ్యర్థిస్తున్నారు.